Juni Khyat
(UGC Care Group I Listed Journal)
ISSN: 2278-4632
Vol-12 Issue-10 No.01 October 2022

# జాషువా గబ్బిలంలో దేశారాధన - క్షేత్ర పర్యటన

**(Jashuwaa Gabbilamlo Daisa-araadhana – Shatra Parayatana)**

**Dr. Kondru Nagamalleswari**
School Assistant in Telugu, D.V.K.R.Z.P.H.S., Ponnekallu, Tadikonda Mandal, Guntur, Andhra Pradesh, India

జాషువా గబ్బిలంలో పంచముల యొక్క దైన్య స్థితిని హృదయ విదారకంగా వివరించుట ముఖ్యోద్దేశమైనప్పటికి ఇందు దేశారాధన కూడా ప్రముఖముగా కన్పించుట చారిత్రక విషయం. కవి కథానాయకుని తరఫున గబ్బిలంను కైలాసానికి పంపుతూ దారిలో ఎదురైన అన్ని ప్రాంతముల గురించి అద్భుతంగా వర్ణించాడు.

"ఖగభామినీ! వెండి కొండపై వాసము చేయుచున్న ఆ పరమేశ్వరునికి నా నమస్కారములు తెలియజెయ్యి. వెళుతూ వెళుతూ కాశీలోని గౌరీనాధుని దర్శించి వెళ్ళు. ఆకాశ యానం చేస్తున్నప్పుడు నీకక్కడక్కడ ఫలవనాలు కన్పిస్తాయి. అందాగి ఆరగించి మణిమయ విశ్రాంతి మందిరాలలో నిద్రించి ముందుకుపోతూ ఎన్నో పుణ్యస్థలాలను దర్శించి వెళ్ళు.

నీ పర్యటనలో భాగంగా మార్గమధ్యంలో తంజా పురాధీసుడైన రఘునాధ రాయల ఆస్థానమున గుభాళించు తెలుగు సౌరభములను, మువ్వగోపాలుని కీర్తిస్తూ, క్షేత్రయ ఘంటము పూనిన ప్రదేశమును ఆశ్వాదించి అచటి సరస్వతి మహలును తనువు పులకించే విధముగా దర్శించి, ద్రావిడ భూముల వైపు సాగిపొమ్మ 'యతియుంబ్రాసయులేని సంస్కృత కవితారణ్యమందున్న వ్యాసభారతాన్ని, పదిహేను పర్వాలు ఆంధ్రీకరించిన తిక్కన సోమయాజి నివసించిన నెల్లూరునకు నమస్కరించి పెన్నానదిలో జలకాలాడి ప్రయాణము కొనసాగించు.

నెల్లూరు నెరజాణలు సత్కవులను ముప్పతిప్పలు పెడతారని ఒక ఉవాచ ఉంది. అది నిజమో అబద్ధమో ఒకసారి కనుక్కోవమ్మ అంటూ హాస్యమాడుతున్నాడు. కృష్ణరాయలు పరిపాలించిన హంపి విజయనగరములందు అంగళ్ళలో రత్నాలు, మణి మాణిక్యాలను కుప్పలుగా పోసి అమ్మినారట తప్పక ఆ ప్రదేశమును దర్శించమని కథానాయకుడు గబ్బిలాన్ని కోరుచున్నాడు. మణిమయంబైన కృష్ణరాయల సామ్రాజ్యరథం పదహారవ శతాబ్దంలో భువికి క్రుంగిపోయినది మొదలు ఆంధ్రసామ్రాజ్య రథం మరలా పైకి లేచినవి లేదు. గతవైభవ చిహ్నమైన హంపి విజయ నగరములను ఒకసారి దర్శించిపో, ఎందుకంటే నీ బంధువులు కొంపలుగట్టి నివాసమున్నారు. నీకు కూడా సమకూరుస్తారు, ఆనందంగా వెళ్ళు అంటున్నాడు. ఇందు నాటి వైభవమంతా నసించి చివరకు గబ్బిలాలకు ఆవాసమయ్యేనను అంతరార్థము, హృదయవేదన వ్యక్తమవుతుంది.

Shri కృష్ణ గంధర్వులేలిన నగరాన్ని దున్నించి రాయని భాస్కరుని కోట బురుజులను ఒక్క ఊపుగా నేలకూల్చి, పల్నాటి వీరుల సౌర్యప్రతాపాలను నాగులేటి నీటగలిపి, ఉక్కుకత్తుల బావుల కప్పగించిన కొండవీటి సామ్రాజ్యమును, కాలపురుషుని దురాగతాలతో నలిగిన గుంటూరు మండలాన్ని ఒకసారి దర్శించి పోవమ్మ జన్మధన్యమవుతుంది. "ప్రొద్దునకు వన్నెబట్టి" ఇద్దరు భాస్కరులను గన్న 'గుంటూరు' పెరసీమలన్నింటిలో పెద్దది దర్శించిపో. వ్యర్థమైన కోడిపందేలలో ఖరుచైపోయిన తెలుగు వీరుల శౌర్య పరాక్రమములతో ప్రవహించిన రక్తపుటేరులను, పల్నాటి వీరుల తుప్పుపట్టిన కరవాలాలను, కారంపూడి తిరునాళ్ళలో చూడమంటున్నాడు.

అనేక కృతులను స్వయముగా రచించి కృతులను స్వీకరించిన కొండవీటి రెడ్డిరాజుల


Copyright @ 2022 Author

మహోన్నతి పతనమై, ఇప్పుడు గాధలుగా చెప్పబడుటను వినమంటున్నాడు. విసిగి విరక్తితో తెలుగు వీధులలో తిరిగి ఆశుధారగా కవిత్వాన్ని చెప్పిన వేమన తిరిగిన ఆ ప్రాంతాన్ని దర్శించి సాగిపొమ్మంటున్నాడు. దివ్య ప్రదేశంబైన కృష్ణా నదీ తీరంగుండా కవిబ్రహ్మ నన్నయకు నిలయమైన రాజమహేంద్రవరమును, పూర్వ చాళుక్య రాజరత్న స్థాపితా స్థానాన్ని దర్శించి పొమ్మంటున్నాడు. చెరకురసము వంటి తియ్యని నన్నయామాత్యునిచే తెనిగించబడిన మహాభారత రెండున్నర పర్వములలో, పాండవుల చరిత్రను పండించిన ప్రాంతమును దర్శించుము. జన విభుడైన విష్ణువర్ధనుని నాటి గౌతమినీకు ప్రీతితో స్వాగతం చెబుతుందంటున్నాడు. చుట్టూ తిరగాలని సంశయింపక ఉజ్జీలేని దయాస్వభావుడు, ప్రభావోల్లాసి, మొప్పొద్దులా గజ్జెకట్టి నాట్యమాడే భీమేశ్వరుడు కొలువైయున్న ద్రాక్షారామమును దర్శించిపొమ్ము. శ్రీనాథ మహాకవిచే ఒసంగబడిన లేతకస్తూరి ముద్దలా నిన్ను మగువలు భావిస్తున్నారేమో! తరంగరధమెక్కి విభుని దర్శనమునకై పరుగులెత్తుచున్న గోదావరి తోడుగా ద్రాక్షావాటికని దర్శించుము. విషామృతాలు రెండును వాక్కున నమరిన కవి రాక్షసులకు నివాసమై అత్యంత మహిమగల ప్రదేశమైన కాశీని దర్శించిపో అంటున్నాడు.

వెలమవీరుల అసమానమైన పరాక్రమములను బుస్సీదొర కొల్లగొట్టిన బొబ్బిలి కోటను దర్శించిపో. పునపాటి రాజన్యుల ముఖ్యపట్టణమైన విజయనగరమునందు విశ్రాంతి తీసుకొని, రాయలు తన ఘన విజయ చిహ్నముగా ఎత్తించిన పొట్నూరు విజయస్తంభమును చూచి, బొబ్బిలి మీదుగా పోతూ ఒఢ్రదేశమును దాటుము. మార్గమధ్యమున శాఖ్యసింహుడు గౌత బుద్ధుని అహింసోక్తులతో పుణ్యము సంపాదించుకున్న నలంద, పాటలీపుత్రములను దర్శించిపొమ్ము.

ముక్తి మార్గము చూపే ప్రదేశాలలో బ్రధమగణ్య అయిన వారణాసినిచూచి, జాహ్నవీ నదిలో స్నానమాడి, అన్నపూర్ణాదేవి పెట్టే ఆహారభిక్ష స్వీకరించి, ముక్తి పొండమంటున్నాడు. వేద పురాణ శాస్త్రాలు పల్కిన సత్కవీశ్వరుడు వేదవ్యాసుడు శిష్యులతో దర్శించిన ప్రదేశమును గాంచి పొమ్ము

ద్వాపర యుగమునాటి హస్తినాపురము నేడు ఢిల్లీగా పేరుపొంది మొగలాయి చక్రవర్తులు కాలము నుండి నేటి వరకు యుగయుగాల చరిత్రను గర్భాన మోస్తున్నది. ఇచ్చటనే కౌంతేయుడు భీముడు దుశ్శాసనుని రుధిర రుధిర క్తంజుణ్ణి ద్రౌపతి కొప్పుముడిచినది. ప్రజలనూచకోత కోసి ఢిల్లీ సింహాసనాన్ని కొల్లగొట్టిన నాదిర్షా దురాగతాలు జరిగిన విచ్చోటనే, నెమలి సింహాసనపు వెలుగులు విరజిమ్మినదిచ్చోటనే, రసపుత్ర వీరుడైన పృధ్వీరాజు జయచంద్ర తనయను పెండ్లాడినది ఇచ్చటనే. అట్టి ఢిల్లీ నగరము యుగయుగాల నుండి రాజధానిగా ఉంటు రాజరక్త నిర్వరముల' తేలియాడుతూ. నాటికి నేటికి శిరము నేరయకుండ వన్నెతరగకుండ నవయవ్వన శోభితయై విరాజిల్లుచున్నది. కావున ఆ అందాలను దర్శించిపోవమ్మా అంటున్నాడు.

ఎన్నో శతాబ్దాలనాడు కుతీబుద్దినుచే నిర్మింపబడిన గొప్ప గోపురం కుతుబ్మీనార్. నేటికి చెక్కుచెదరక సమున్నతంగా నిలిచియున్నది. కావున దానిని దర్శించిపొమ్ము. షాజహాను సతీమణి ముంతాజ్ మృతి చిహ్నంగా అతని అశ్రువులపై నిర్మించబడిన తాజ్మహల్ యొక్క అద్భుతమైన సౌందర్యమును తిలకించుము, 'ఆగమ రహస్యమగు' గీత ఆవిర్భవించిన శ్రీమహిత కురుక్షేత్రమును దర్శించిపొమ్ము. జనులచే స్తుతులనొందు భోధిసత్వుడు అర్ధరాత్రి తన రాజవాసమును వీడి, బిచ్చపుగిన్నెను చేదాల్చి తిరుగాడిన మగధ, నలంద, లుంబిని, పాటలీపుత్ర, బుద్ధగయ, సాంచి, సారనాధ్ మొదలగు పుణ్యప్రదేశాలను దర్శించిన నీజన్మ ధన్యమవుతుందని గబ్బిలానికి బోధించినాడు. రెండువేల సంవత్సరముల క్రితపు నాటి మౌర్య చక్రవర్తుల యొక్క సామ్రాజ్య వైభవము ప్రకృతిలో. కలిసి పోవుట చూచి వెచ్చని కన్నీరు విడువగలవంటున్నాడు.

 Copyright @ 2022 Author

ISSN: 2278-4632
Vol-12 Issue-10 No.01 October 2022

గబ్బిలాన్ని ఉత్తరముఖంగా ప్రయాణిస్తూ హిమగిరీంద్రమును దర్శించమంటాడు మంచుబండలు కరిగి పట్టుదప్పి అగిరి శిఖరముల నుండి తలక్రిందులుగా పడేటప్పుడు జీవరాసులు మీద పడి నసించే ప్రమాద ముంది అంటు నర్మగర్భముగా బలవంతుల చెంతనుండుట బలహీనులకు ఎప్పటికైనా నష్టమేకదా అంటున్నాడు. హిమాలయములలో సమున్నత శిఖరము ఎవరెస్ట్ శిఖరం యొక్క గొప్పదనమును కొనియాడాడు. కైలాసయాత్ర చేసే నిన్ను గిరిరాజు ఆదరిస్తాడు. పెళ్ళిపేరంటములు లేక సన్యాస దీక్షా పరులైవున్న లామాలు వెండికొండకు ఆవలివైపున ఉన్నారు. వారిని కూడా దర్శించు. అ ప్రక్కనే మానస సరోవరపుత్రి గంగాభవానిని కూడా దర్శించి వెళ్ళు. నలదమయంతులకు దౌత్యము నెరపిన పసిడిహంస యొక్క బంధువులింకా ఆనాటి నైషద కధలు నాలపించుట నీవు అద్భుత సౌందర్యముతో వెలిగిపోవు మానస సరోవరపుత్రి గంగాభవాని పరవళ్ళుత్రొక్కు ఆ పర్వత సౌందర్యమును వీక్షించుము. హిమాచల చాందినీ కొండబయళ్ళలో దోర వెన్నెలలలో ఏపుగా ఎదిగినపచ్చికను మేస్తున్న గోపతి, నందీశ్వరుడు కన్పిస్తాడు. బాలచంద్రుని సోయగాలు గాంచుము. దారిలో ఎవరైనా కన్పిస్తే నమస్కరించు ఎందుచేతనంటే భార్గవుడే భక్తుల కోరికలు తీర్చటానికి తన ప్రథమగణములతో మాయా వేషములో భిల్లునివలె వేటాడటానికి వస్తాడేమో జాగ్రత్తసుమా! నా అనుజ్ఞకొరకు వేచియుండక విశ్వనాధుని దరిశెన విశేషములను చెప్పమని ఆపేద అరుంధతీయుడు గబ్బిలాన్ని వేడుకుంటూ తనదేశ గొప్పదనాన్ని గూర్చి రెండవ భాగములో వివరిస్తున్నాడు.

చికాగోలో జరిగిన విశ్వమత మహాసభలో తన అసమానోపన్యాసము నిచ్చిన వివేకానందుడు మా భారతీయుడు. అహింసాయుతంగా స్వాతంత్రాన్ని సంపాదించి మనకీర్తి ప్రపంచ వ్యాప్తము చేసిన గాంధీజి గొప్పతనమును వివరించాడు. ప్రముఖ తత్వవేత్త విద్యావేత్త గురువులకే గురువైన శ్రీసర్వేపల్లి రాధాకృష్ణన్ను గూర్తి నోబెల్ బహుమతి పొందిన మన కవి విశ్వకవి రవీంద్రుని గూర్చి, వృక్షములకు సహితము జీవమున్నదని ప్రపంచానికి వెల్లడించిన మన జగదీష్ చంద్రబోసు యొక్క. గొప్పతనమును కీర్తించాడు.

గబ్బిల తిరోగమనవేళ 'జోహారహో పక్షిణి! అని స్వాగతం పలికి పోయినపని కాయపండా అని అడిగి, మహాదేవుడు, ఆయన దేవేరి నీకు ఆతిథ్యమిచ్చారా! ఒకసారి సృష్టిని పరికించి చూడు. అంటు పిలిచివచ్చావా అన్నాడు. కాళిదాసుని మేఘసందేశపు గౌరమును పొందినది నీ సందేశగాధ. మత్తేభములవంటి వ్యాసవాల్మీకి మునివర్యులా కైలాసగిరిపై తిరుగుచున్నారా! కాళిదాసుని లసచ్ఛృంగార సందేశము నీకు బుదమార్గంబునేమైనా ఎదురైనదా అంటు వెయ్యేళ్ళనాటి చరిత్రను గుర్తుచేస్తున్నాడు. మంచి కావ్యము జేజెమ్మలను కూడా పదహారేళ్ళ పడుచులుగా మార్చగలదంటు ప్రశ్నల పరంపరను కథానాయకుడు కురిపించాడు. ఇందు ఆ విధమైన ఉత్సుకత ఎంతో సహజముగా ఉంది. హిమాలయాల యొక్క ఉన్నతత్వాన్ని చెబుతూ విదేశీ శత్రువులు భారతదేశము పై దండెత్తి వచ్చుటకు భయపడే గుండెగాలంబైన వెండికోట. భరతమాతకు కిరీట భూషణమైన ముత్తియపుదండ, ఆ కొండే కులపర్వతాలకు పెద్దకొండ, ఆ కొండే రజతాచల స్వామియైన మహేశ్వరుని కళ్యాణ మండపము, గంగాసిందూ నదులు దానిపైననే ప్రాకనేర్చినవట. అట్టి మహోన్నతములైనటువంటి హిమగిరులను కలుషములువాయ కన్నుల కఱువుదీర చూచివచ్చినావా. శంకరుని శిరమున జేరి సన్మానాలందుకొన్న ఆ పండు వెన్నెల పూదోటలో విశ్రమించి నూలువడుకుతున్న అవ్వకూడ నా సందేశం వినిందా అంటూ కధానాయకుడు గబ్బిలాన్ని అడుగుతున్నాడు.

నిమ్నజాతులవారి 'అష్టకష్టాలు' తొలగించి వారినుద్ధరించడానికి జీవితమంతా ధారపోసిన డా॥ అంబేద్కర్ నా సహోదరుడని, అతని మెప్పుల్ మనకు జయారంభములని కథానాయకుడు సగర్వంగా చెప్పుకున్నాడు. కృష్ణరాయల వారి కాలములో భువన విజయమునందు


Copyright @ 2022 Author

ISSN: 2278-4632
Vol-12 Issue-10 No.01 October 2022

అష్టదిగ్గజకవుల యొక్క తెలుగుభాషామృత కవితాధారల్ని కనుగొన్నావుకదమ్మా! నేడా అద్భుత ఆంధ్రభాషా సరస్వతి నిద్రపోవుచున్నదిని కథానాయకుడు బాధపడుట కన్పిస్తున్నది. తెలుగువారి తేజస్సు నలుదిక్కుల వ్యాపించి శతృవులకు సహితము దడపుట్టించునపుడు తెలుగువారి శిల్పకళావైభవము, తెనాలి రామలింగని హాస్యరసము నాల్గు దిక్కుల ప్రజలు నవ్వినపుడు, నాట్యమాడిన ఆనందవీచికలు నీకు ఆ శిధిల దర్గములందు కన్పించినవా అని ఆ తబిసిపిట్టను అరుంధతీయుడు అడుగుతున్నాడు. తళ్ళికోట యుద్ధములో ఆ రాజ్యము తురుష్కయోధుల హస్త గతమైనదే, ఒకానొక కాలమున తెలుగు భోజునితో పూజలందుకున్న ఆయాదేవతలు కృతజ్ఞత మరచి ఆదుకొనక పోవుటను దుయ్యబడుతున్నాడు.

ఆంధ్రుల యొక్క కళాకౌశలమును తెల్పి ఎన్నో అద్భుతమైన ప్రదేశములు మాకున్నాయి. ప్రత్యర్ధుల గుండెల్లో దడపుట్టించే ఎన్నో అద్భుతగాధలు పల్నాటి పౌరుషము అనాడు మాకుంది. ఈనాడు అది మృగ్యమైపోయింది. మన తాతలనాటి అపార ధనరాసులు మహమ్మదీయుల దండయాత్రలలో కరిగిపోయాయి. ఏనాడైతే సాహితీపరులు దృష్టిమాంద్యమును పోగొట్టుకొని. సంకుచితత్వాన్ని వీడి వాస్తవంతో సమదృష్టితో పలుకుతారో ఏనాడైతే నేను, నావారు, నాజాతి అనుకుంటు సంకుచితత్వాన్ని వీడి విశాల దృక్పధముతో మసలుకుంటారో, పుక్కిట పురాణాలతో బుర్రలు బద్దలు కొట్టుకోరో దేశీయ విద్యావిధానం సాంప్రదదాయపు ఇనుప చట్రం నుండి బయటపడి వ్యక్తి జీవన వికాసానికి సామాజిక శ్రేయస్సుకు దేశాభ్యుదయానికి పాటుపడతారో ఆరోజే దేశ భవితవ్యము బాగుంటుంది. అంటు జాషువా మహాకవి భారతదేశ గొప్పదనాన్ని గురించి నాటి నుండి నేటి వరకు మహత్తరంగా గబ్బిల కావ్యంలో కీర్తించారు.

## రిఫరెన్స్ బుక్స్ :

**1.** గబ్బిలం - జాషువా గుఱ్ఱం.
2. మాలమాదిగల ప్రాచీన చరిత్ర - రామారావు బొనిగెల,
3. సాహిత్యం - సామాజిక చైతన్యం - సాంబశివరావు గుమ్మా.
4. దళిత సాహిత్య చరిత్ర - శ్యాంసన్ పిల్లి.
5. మా నాన్న గారు హేమలతా లవణం.


Copyright @ 2022 Author